# ముచ్చటగా బంధాలే Muchataga Bandhaale Lyrics in Telugu

సంద్రంలో కెరటంలా అలుపే ఎరుగని అనురాగం
హృదయంలో ఉదయంలా వెలుగే నింపిన తొలి కిరణం
స్వార్ధమే తెలియని ప్రేమల పరమార్ధమేలే ఈ కథనం
చూస్తే ఈ అనుబంధము
మురిసే గగనము భువనము

ముచ్చటగ బంధాలే ఇచ్చటనే కలిసాయే
దైవమే విధిలా వేసేడంటా గీతనే
చరితయే కథలోని చెరిసగం వీరేలే
చెరగని స్మృతులై పయనంతో సాగించెలే

సంద్రంలో కెరటంలా అలుపే ఎరుగని అనురాగం
భారత్ల్యిరిక్స్.కోమ్
హృదయంలో ఉదయంలా వెలుగే నింపిన తొలి కిరణం

నీలాకాశం లోని రంగుల హరివిల్లై
పొంగిందేమో ప్రేమే ఇరువురిలో నిత్యం
ఇంకో జన్మే ఉన్నా గాని ఈ పాశం
సరితూగేనా రుణమై ఇస్తే సర్వస్వం

మమతలు కొలువైన నిలయం
మగతలు రానివ్వని వైనం
చూస్తే ఈ అనుబంధము
మురిసే గగనము భువనము

ముచ్చటగ బంధాలే ఇచ్చటనే కలిసాయే
దైవమే విధిలా వేసేడంటా గీతనే
చరితయే కథలోని చెరిసగం వీరేలే
చెరగని స్మృతులై పయనంతో సాగించెలే

సంద్రంలో కెరటంలా అలుపే ఎరుగని అనురాగం
హృదయంలో ఉదయంలా వెలుగే నింపిన తొలి కిరణం.

---

*More Lyrics from [Arjun S/O Vyjayanthi (Arjun Son Of Vyjayanthi)]()*